


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | 11 పేజీలు


# కష్టాల కడలిలో కార్యదర్శులు









## - 5 నెలల వేతనం అందలే
## - నిర్లక్ష్యమా.. నిధులు లేవా..?

**సూర్య మల్లాపూర్**

గ్రామాలభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శులు కష్టాలపాలవుతున్నారు. అసలే పనిభారంతో సతమతమవుతున్న కార్యదర్శులకు గ్రామపంచాయతిల్లో నిధులు లేకపోవడంతో నిర్వహణ కోసమై అప్పుల పాలవుతున్న విషయం తెలిసిందే. కక్క లేక మింగ లేక కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రత్యేకాధికారుల పాలన సంతకాలకే పరిమిత మవుతోంది. అన్ని తానై స్వంత నిధులు వెచ్చించి విధులు నిర్వర్తిస్తే వేతనాలు కూడా క్రమంగా రాకపోవడంతో ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2లో

### తహసిల్దార్ కార్యాలయంలో
# ఏసీబీ దాడులు

## - ఏసీబీకి పట్టుబడ్డ ల్యాండ్ సర్వేయర్



**సూర్య మంథని**

మంథని తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులతో కలకలం రేగింది. భూమి సర్వే రిపోర్ట్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన ల్యాండ్ సర్వేయర్ రెడ్ హ్యాండెడ్‌గా గురువారం రాత్రి ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ డిఎస్పి వివి రమణ మూర్తి కథనం ప్రకారం మంథని మండలం రెవెన్యూ సర్వేయర్‌గా పని చేస్తున్న జాటోతు గణేష్ మంథని రెవెన్యూ గ్రామ శివారులోని రెడ్డి చెరువు వద్ద సర్వేనెంబర్ 814 /డి /1, 815/సి సర్వే నెంబర్ల ఒక ఎకరం భూమిని కొలిచేందుకు రైతు సువర్ణ క్రాంతి (మిగతా 2లో)

### ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో
## స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల (మిగతా 2లో)



### కబ్జా భూములను విడిపిస్తే
# కలెక్టర్‌పై నిందలా?

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై సోషల్ మీడియా ట్రోలింగ్‌ను ఖండించిన ప్రభుత్వ విప్
- అధికారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఆది శ్రీనివాస్
- ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు రాజకీయ నాయకుల ఫోటోలు ప్రదర్శించకూడదని కేటీఆర్‌కు తెలియదా..
- సిరిసిల్ల ప్రాంతంలో కబ్జాలకు అవినీతికి పాల్పడ్డ వారిని వదిలిపెట్టం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను విడిపిస్తే జిల్లా కలెక్టర్‌పై అనవసర నిందలు వేస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బిఆర్ఎస్ వైఖరిపై మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బరితెగించి పైశాచిక ఆనందం పోతుందనడనికి సోషల్ మీడియాలో వారు చేస్తున్న పోస్టింగ్‌లే నిదర్శనం అన్నారు. గతంలో సిరిసిల్లలో కబ్జాకు గురైన ప్రాంతంలోని



బిఆర్ఎస్ భవన్ నుండి జిల్లా కలెక్టర్‌ను అనరానీ మాటలు అన్న కేటీఆర్ వైఖరిని ఆరోజే ఖండించావని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్ర ఐఏఎస్, ఐపీఎస్, (మిగతా 2లో)

# కబ్జా భూములను విడిపిస్తే కలెక్టర్ పై నిందలా?

(మొదటి పేజి తరువాయి)

ఐఎఫ్ఎస్ ల సంఘాలు కేటీఆర్ ను వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్చరికలు జారీచేసినా వారి ఆలోచన విధానంలో మార్పు రాలేదని విమర్శించారు. రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రధానంగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా దుబాయ్ కేంద్రంగా నడపబడుతున్న కొన్ని సోషల్ మీడియాల అకౌంట్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై అనేక ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చట్టాన్ని సంరక్షిస్తే వారిపై నిందలు వేస్తున్నారని,గత ప్రభుత్వం హయంలో సుమారు వెయ్యి ఎకరాల పైన ప్రభుత్వ భూములు కబ్జాలు చేశారన్నారు. కబ్జా చేసిన భూభాగోతాలు వెలికి తీసి చట్టాన్ని కాపాడే విధంగా ప్రభుత్వమిచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే కలెక్టర్ బిఆర్ఎస్ నాయకులకు కంట్లో నలసయ్యాడని భావించి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆది దుయ్యబట్టారు. వారు కబ్జా చేసిన భూములను ప్రభుత్వానికి వెళ్ళిపోతాయని భావిస్తూ కలెక్టర్ వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తున్నారని విమర్శించారు. టెలిఫోన్ ట్యాపింగ్ చెసి జడ్జిలు, సినిమా తారలు, భార్యాభర్తలు మాట్లాడుకున్న మాటలు విన్న నీచ సంస్కృతి బిఆర్ఎస్ పార్టీది,ఆ పార్టీ నాయకులదని ఆది శ్రీనివాస్ ఆరోపించారు.టిఆర్ఎస్ దుష్ట పాలనను వ్యతిరేకించి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పక్కన పెట్టారని,ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారన్నారు.ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పుడు రాజకీయ నాయకుల ఫోటోలు, శిలాఫలకాలు ముసుగు వేస్తారన్న సంగతి టిఆర్ఎస్ నాయకులకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు.సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారులను ట్రోల్ చేయొద్దని తన కార్యకర్తలకు చెప్పాల్సింది పోయి కేటీఆర్ ట్విట్టర్లో ట్వీట్ చేయడం సిగ్గుచేటని విమర్శించారు.జిల్లా ఉన్నతాధికారి వ్యక్తిగత జీవితంపై తప్పుడు ఆరోపణలు చేసిన వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.చిరు వ్యాపారులకు తాము వ్యతిరేకం కాదని, ఎలక్షన్ కూడా అమలులో ఉన్నందువల్లే బోర్డు తొలగించామని ఆయన స్పష్టం చేశారు.ఒకరేమో బ్లాక్ బుక్ అని, ఒకరు రెడ్ బుక్ అని కొత్తగా పింక్ బుక్ అంటూ అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం ప్రజాస్వామికమని ఆయన అన్నారు.సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన భూభాగోతాలు, డబల్ బెడ్ రూమ్ లలో అవినీతి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టబోమని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.భూ కబ్జా చేసిన వారు, డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవినీతి చేసిన వారు , రోడ్లు వేసి బిల్లు తీసుకొని మళ్ళీ రెండోసారి బిల్లు తీసుకున్న వారు స్వచ్ఛందంగా తిరిగి ప్రభుత్వ సొమ్మును ఇచ్చేయాలన్నారు.ప్రభుత్వ అధికారుల మనోధైర్యం కోల్పోయేలా చేసే ప్రయత్నాన్ని చూస్తూ ఊరుకోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముగిసిన కరీంనగర్ పోలీస్ కమిషనరేట్

# ఆర్మ్డ్ రిజర్వు వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం

### - ముఖ్య అతిధిగా హాజరైన అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతీ సంవత్సరం ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా నిర్వహించే వార్షిక మొబిలైెషన్ కార్యక్రమం గురువారంనాడు ముగిసింది. డిమొబిలైసెషన్ కార్యక్రమ పరేడ్ గురువారం నాడు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు.సాయుధ బలగాల



పోలీసులు ఈ పరేడ్ నందు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేయుటకు ముఖ్యంగా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సేవలు వినియోగించుకుంటామన్నారు. ఈ మొబిలైసెషన్ లో భాగంగా సాయుధ బలగాల పోలీసులకు, విధులకు సంబందించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్ , మాబ్ ఆపరేషన్, వెపన్ ఫైరింగ్ మొదలగు అన్నీ అంశాల్లో 20 రోజుల పాటు శిక్షణ అందించామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధుల్లో కనబరుస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ముగింపు




సందర్భంగా డిమొబిలైసెషన్ పరేడ్ నిర్వహించామని, ఈ కార్యక్రమం ముగిసిందని డీసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజనీకాంత్ , జానీమియా , శ్రీధర్ రెడ్డి , సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### - కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి -కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండే నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ రూపొందించి, ఉద్యోగాల భర్తీ చేపట్టిందని విద్యావంతులైన పట్టభద్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో మనం ఆశించిన ఫలితాన్ని పొందలేక కొంత నిరాశ చెందాం అని,తర్వాత మీ అందరి సూచనలతో సహకారంతో రాజకీయాలకు అతీతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు.పట్టభద్రులు అంటే మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు,నిరుద్యోగ యువత, మేధావులు ప్రాతినిధ్యం వహించే ఎన్నిక పట్టభద్రుల ఎన్నికలన్నారు.సాధారణ ఎన్నికలు అంటే ఆర్థిక భారంతో ముడిపడి ఉంటుందనీ,కానీ మనం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 42 నియోజకవర్గాల్లో మనం ఓట్లు సంపాదించి మొదటి ప్రాధాన్యత క్రమంలో గెలుపొం దడం జరిగిందని గుర్తు చేశారు.నేను 1981వ సంవత్సరంలో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాను అని,ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు దశాబ్దాల కాలం నుండి ప్రజా సేవలో ఉంటున్నానని తాను ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలో ఉంటాను అన్నారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం రాకపోవడంతో ఇప్పుడున్న శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయడం కొంత వరకు వయస్సు,ఆర్థికమైన సమస్యల వలన పోటీ చేయడానికి ధైర్యం చాలా లేదని భావోద్వేగానికి గురయ్యారు.ఉన్న అభ్యర్థుల్లో అందరికంటే మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూచించారు. మెరుగైన,నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉండేవారని,గతంలో విద్య కోసం గుంటూరు, నెల్లూరు వైపు వెళ్లే వారిమి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కూడా గుంటూరు వెళ్లి చదివారని తెలిపారు.అలాంటి సమయంలో



తెలంగాణ ప్రాంత ప్రజలకు నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందించాడని అన్నారు.మన ప్రత్యర్థి పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు మతతత్వ విధానాలు,ఆయన ఓ వ్యాపారవేత్త ,ఒక రియల్ ఎస్టేట్ ఆయన ఓ విద్యావంతుడు కాదు విద్యావంతులను తీర్చిదిద్దలేదని విమర్శిం చారు. మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన గెలుపు కోసం శాయశక్తుల పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మాజీ సర్పంచులు ఎద్దండి భూమ రెడ్డి,తంగేళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డిహనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,తలారి రాజేష్,ఎద్దండి దివాకర్,బాపురపు నరసయ్య,హరీష్ రావు, గంగారెడ్డి, రాజీవ్,శివ, సంతోష్,సాగర్, జలపతి పాల్గొన్నారు.

# కష్టాల కడలిలో కార్యదర్శులు

**సూర్య మల్లాపూర్**

మల్లాపూర్ మండలంలో ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిలకు 3సం.ల కాలంలో ఐదు నెలల వేతనాలు పెండింగ్లో వున్నాయని దింతో అసలు వేతనాలు వస్తాయో రావో అన్న అయోమయానికి గురవుతున్నారు. కష్టకాలంలో స్వంత డబ్బులు వెచ్చించి గ్రామపంచాయతి పనులను చేపట్టిన కార్యదర్శి లు కష్టాలపాలయ్యారని సహోద్యోగులు బహిరంగంగానే చర్చిస్తున్నారు. ఇంతకీ ఐదు నెళ్ల వేతనాలు అందకపోవడానికి కారణం ఏమై ఉంటుంది. పంచాయతీ కార్యదర్శిల విధి నిర్వహణ,బిల్లులు నెలల వారి వెతనాల ఎస్టాబిలేషన్ చేయడంలో సంబంధిత అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించాం..? లేదా నిధులు లేకనే వేతనాలు చెల్లింపు కావడం లేదా తెలియాల్సి వుంది. పూర్తి స్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల పై చర్యలు గైకొంటారా ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు చెల్లిస్తారో లేదో వేచి చూడాలి.

# తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

(మొదటి పేజి తరువాయి)

దగ్గర రూ.17వేల డిమాండ్ చేశారు. ఈనెల 5న తొమ్మిది వేల రూపాయలు తీసుకున్నాడు. మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ని ఆశ్రయించాడు. మరో మూడు వేలు రెండవ వాయిదాగా గురవారం ఇస్తానని ఫోన్ చేయగా సర్వేయర్ ఆఫీసుకు కాకుండా బస్టాండ్ కు రమ్మని బాధితునికి చెప్పాడు.దీంతో బాధితుడు రూ. 3000 బస్టాండ్ లో సర్వేయర్ గణేష్ కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మంథని పట్టణంలో చాలా రోజుల తర్వాత ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో ఉద్యోగుల్లో ఒకసారిగా కలకలం రేగింది. ఈ దాడుల్లో ఏసీబీ సిఐలు తిరుపతి,కృష్ణ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వేణు గోపాల్, కానిస్టేబుల్ శ్రీకాంత్, హెూంగార్డులు అశోక్, సంతోష్ లు ఉన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో

# స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

బ్యాలెట్ బాక్సులను వేరువేరుగా ఏర్పాటు, విభజన స్పష్టంగా ఉండాలి అని అన్నారు.పోలీస్ బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ అధికారులతో చర్చించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని వైపులా సీసీ కెమెరాలు అమర్చాలని అన్నారు. ఫైరింజన్ 24గంటలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు పంపే ప్రతి బాలెట్ బాక్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి లాక్ సిస్టం సరిచూసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల సిబ్బంది సమన్వయము తో పని చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సేవలు అందించాలి...

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం అద్దె భవనం కొనసాగిస్తున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ప్లేస్ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు స్థానిక నాయకుల త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. ఇది ఇలా ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే మండల ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందించాలని కోరుకుంటున్నారు ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే పక్క మండలానికి వెళ్లే పరిస్థితి సుమారు 20 కిలోమీటర్ల ప్రయాణించే పరిస్థితి కావున అధికారులు నాయకులు స్పందించి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు అంటున్నారు.

### 24 గంటల వైద్య సేవలు అందించాలి...



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితి వస్తే ఇతర మండలాలకు 20 కిలోమీటర్ల దూరం వెళ్లి వైద్యం చేపించుకుని పరిస్థితి 24 గంటల వైద్య సేవలు అందించేలా చూడాలి... **- బండారి మహేష్ మద్దిమల్ల యువకుడు**



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025




## పట్టభద్రులకు కొండంత అండ ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి

### - ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని దళిత సంఘాల నేతల ప్రచారం

**సూర్య,ఇల్లంతకుంట**

పట్టభద్రులకు కొండంత అండగా ఆల్ ఫోర్స్ ఉటూరి నరేందర్ రెడ్డి ప్రభుత్వం సహాయంతో నిలుస్తాడని, ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని దళిత సంఘాల నేతలు ప్రచారం నిర్వహించారు.గురువారం మండలంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,మోడల్ స్కూల్,ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధ్యాపకులను, ఉపాధ్యాయులను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.పట్టబద్రులను ప్రత్యక్షంగా కలుసుకుని నరేందర్ రెడ్డి గెలిపించుటకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల



నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల నుండి సానుకూల స్పందన లభించినట్టుగా తెలిపారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సమాజాభివృద్ధికి బాసటగా నిలబడటం కోసం నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా కల్పించడానికి అన్ని వర్గాల నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే ప్రధాన ఎజెండగా రాజకీయాలకు రావడం జరుగుతుందన్నారు. నిస్వార్థంగా నిబద్దతతో ఒక పటిష్టమైన ప్రణాళికతో ఉన్నతమైన నాణ్యమైన విద్య అందిస్తూ ఎంతో మందిని తన విద్యా సంస్థల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించడానికి అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగ అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం నడుం బిగించారన్నారు. ప్రతి సంవత్సరము జాబు క్యాలెండర్ అమలు చేయుటకు కృషి చేస్తారని,గ్రంథాలయాల పునరుద్ధరణ కోసం అలాగే విశ్వవిద్యాలయాలను అభివృద్ధి కై ముందుంటరన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దామెర సత్యం, దండి రవీందర్, బోలుమల్ల సదానందం, పులి సుధీర్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, దళిత నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడి సంజీవ్, విద్య సంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## 29 సభ్యులతో మహా శివరాత్రి ఉత్సవ కమిటీ

### - రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 25 నుండి 27వరకు జరిగే మహా శివరాత్రి జాతర వేడుకలకు 29 మంది సభ్యులతో కూడిన ఉత్సవ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ కమిషనర్ ఈ శ్రీధర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 23నుండి 28వరకు కొనసాగనున్న కమిటీ సభ్యుల పదవీ కాలం కొనసాగనుంది. ఉత్సవ కమిటీలో అనుముల చంద్రం, వడ్డేపల్లి వెంకట రమణ, కే.రాజిరెడ్డి, సి.విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్యలక్ష్మీ, కూరగాయల కొమురయ్య, సంద్రగిరి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్, వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, సంగ స్వామి, జగన్మోహన్ రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపల్లి రామస్వామి, కాయతి నాగరాజు, తొట్ల అంజయ్య, ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం, ఒలిమినేని నిత్యానందరావు, గొట్టే ప్రభాకర్, బుస్సా దశరథం, తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి, తోట లహరి ఉన్నారు. కమిటీ ఏర్పాటుకు కృషిచేసిన చేసిన ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రసన్న హరికృష్ణని భారీ మెజారిటీతో గెలిపించండి

### - కరీంనగర్ పట్ట బద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం కన్వీనర్ నల్లాల శ్రీనివాస్

**సూర్య బోయినపల్లి**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిరుద్యోగులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దే ప్రసన్న హరికృష్ణకి మీ మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం కన్వీనర్ నల్లాల శ్రీనివాస్ కోరారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఇప్పుడున్న ఎమ్మెల్సీ అభ్యర్థులలో నిరుద్యోగుల గురించి గానీ పట్టభద్రుల గురించి గానీ పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న వ్యక్తి ప్రసన్న



హరికృష్ణ ని వారు తెలిపారు. అదేవిధంగా మరి విద్యను వ్యాపారం చేసే నాయకులు కావాలా లేక విద్యావేత్తలు కావాలా ఆలోచించుకోవాల్సిందిగా వారు కోరారు. ఇప్పటికే ఎంతో మందిని ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత ప్రసన్న హరికృష్ణ దని వారు పేర్కొన్నారు కావున ఈ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలోని పట్టభద్రులు ప్రసన్న హరికృష్ణని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కల్లేపల్లి రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి, జిల్లా కోశాధికారి ఊళ్లేందుల మహేష్, చొప్పదండి అసెంబ్లీ ఇంచార్జ్ పిట్ట మనోహర్, సోషల్ మీడియా ఇంచార్జ్ మ్యాక సాయి ఉన్నారు.

## పట్టభద్రులను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

### - బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని అంకారపు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా నూతన బిజెపి అధ్యక్షులుగా నియమితులైన రెడ్డి బోయిన గోపి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పట్టభద్రులకు,నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమరుపరచలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతిని ఇస్తామని ప్రకటించి అమలు చేయలేదని,మహిళలకు



ఇస్తానన్న 2500 పెన్షన్, స్కూటీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేస్తామన్న ఆయన,అందుకు అనుగుణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజెపి పార్టీ పటిష్టతకు కోసం కృషి చేస్తానని వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్యకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పట్టభద్రులకు ఉపాధ్యాయులకు ఏ సమస్యలు వచ్చినా బిజెపి పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వంతో పోరాడి సమస్యల నెరవేరుస్తుందని ఈ సందర్భంగా గోపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడపు రవీందర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్‌తో పాటు జిల్లాలోని వివిధ మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖకి మహాశివరాత్రి ఆహ్వానం

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ గౌరవ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవిన్యూ ఇండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, సిఎం సలహాదారు శ్రీనివాస రాజు, లా సెక్రెటరీ తిరుపతి రెడ్డిలకు రాజన్న ఆలయ ఆలయ ఈఓ కె వినోద్, ఆలయ అర్చకులు, మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారికి స్వామి వారి కండువాతో సన్మానించారు. అనంతరం అర్చకులు రాజన్న లడ్డూ ప్రసాదం అందజేసి, ఆశీర్వచనం అందజేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలి

### - ఇన్చార్జి తాసిల్దార్ మారుతి రెడ్డి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఇన్చార్జి తాసిల్దార్ మారుతి రెడ్డి గురువారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు సిబ్బందికి సూచించారు. రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, పిడి చామంతి, ఇంచార్జ్ ఏ ఎస్ వో పద్మ, మమతఉన్నారు.

## మూడు రోజుల్లో 2500 కోళ్లు మృత్యువాత

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో గత మూడు రోజుల నుండి కోళ్లు మృత్యువాత పడి 2500 కోళ్లు చనిపోయాయి. లింగంపేట గ్రామానికి చెందిన పెగ్గర్ల రమేష్ రావుకు సంబందించిన కోళ్ల ఫామ్‌లో కోళ్లు చని పోయిన విషయం తెలుసుకోని పశు వైద్యధికారి శ్రీధర్, రమేష్ రావు కోళ్ల ఫామ్‌కి వెళ్లి చూసారు. 36 రోజుల కోళ్లు మొత్తం చనిపోయాయని అన్నా రు. ఈ కోళ్లు ఏ వ్యాధితో చనిపోయాయో తెలుసుకోవడానికి ల్యాబ్‌కి పంపించడినికి ఇక్కడ కోళ్లు లేవని వేరే ఫామ్‌లో ఏమైనా కోళ్లు చనిపోతే వాటిని తీసుకొని ల్యాప్ టెస్ట్ చేసి వ్యాధి నిర్ధారణ చేస్తామని అన్నారు, ఇంక ఇక్కడ ఎవరెవరి కోళ్లఫామ్స్‌లో కోళ్లు చనిపోయాయో తెలుసుకొని వ్యాధి నిర్ధారణ చేస్తామని అన్నారు.

## ఘనంగా ముత్యాల పోచమ్మకు చలి బోనాలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని భరిగేలగూడెం కాలనీలో గురువారం ఘనంగా ముత్యాల పోచమ్మకు చలి బోనాలు నిర్వహించారు. పోచమ్మకు మహిళలు బోనాలు ఎత్తుకొని పోచమ్మ వద్దకు డబ్బు చప్పుళ్ల మధ్య వెళ్లి సమర్పించారు. పోచమ్మ దీవెనలు గ్రామ ప్రజలపై ఉండాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీధర్, పంతులు పిట్ల శ్రీధర్, శ్రీనివాస్, బాలయ్య, కిరణ్ సాయిలు, మహిళలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

### - వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్

**సూర్య కోనరావుపేట**




ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న జరుగనున్న నేపథ్యంలో, పోలింగ్ కేంద్రాల్లో పూర్తి సౌకర్యాలను కల్పించాలని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. పోలింగ్ బూత్ ఏర్పాటు చేయబోయే గదులు,అక్కడున్న సౌకర్యాలను పరిశీలించారు.ఆయన వెంట తహాశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 4

# నరేందర్ రెడ్డి గెలుపుకోసం శాయశక్తుల కృషి చేయాలి

## - కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

ఉత్తర తెలంగాణాలో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిదని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులు అంటే మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతకు ప్రాతినిధ్యం వహించేది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అంటూ ఆయన పేర్కొన్నారు. గురువారం జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు తదితరులుతో జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలు, శాసన మండలి ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు వేరువేరుగా ఉంటుందనీ,ఎవరికైతే 50 శాతం ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే గెలిచినట్టు ప్రకటిస్తారనీ తెలిపారు.దేశ చరిత్రలో శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు లెక్కింపుతో గెలిచిన వ్యక్తి నేను మాత్రమేనని జీవన్ రెడ్డి చెప్పారు. పాపులారిటీ నరేందర్ రెడ్డితో సాధ్యమ



వుతుంది అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉంటాడనీ గతంలో విద్య కోసం గుంటూరు,నెల్లూరు వైపు వెళ్లే వారనీ, బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సైతం గుంటూరు వెళ్లి చదివారనీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు.అలాంటి సమయంలో నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందిస్తున్నాడనీ పేర్కొన్నారు.మన ప్రత్యర్థి బిజెపి పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు, మతతత్వ విధానాలు ఉండవచ్చు కానీ అభ్యర్థికి ఎటువంటి సిద్ధాంతాలు లేవనీ జీవన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థి ఓ వ్యాపారవేత్త, ఒక రియల్ ఎస్టేట్ చేస్తాడని,విద్యావంతుడు కాదనీ విద్యావంతులను తీర్చిదిద్దలేదనీ బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదానికి,సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే సెక్యులర్ పార్టీ అనీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.మన పార్టీ అభ్యర్థికి బిజెపి పార్టీ అభ్యర్థికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఎమ్మెల్సీగా గెలుపు కోసం శాయశక్తుల కృషి చేయాలనీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు విజయలక్ష్మి, దేశాయ్, కొత్త మోహన్, మన్సూర్ అలీ,జగదీశ్వర్, జున్ను రాజేందర్, రెపల్లె హరికృష్ణ ముఖేష్ ఖన్నా,పుప్పాల అశోక్, బీరం రాజేష్, పరీక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, గాజుల రాజేందర్, రఘువిర్ గౌడ్, పిప్పరి అనిత, చిట్ల లత, రజిత,జయశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరువు, కన్నీళ్లు

## - యూరియా కొరత దురదృష్టకరం

## - జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ పాలన అంటేనే కరువు, కన్నీళ్ళకి కేరాఫ్ అని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆరెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ దేశానికి వెన్నుముకగా రైతును భావించే ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ పాలనలో రైతు దుస్థితి అత్యంత దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన ఎరువులు, నీరు లేక రైతులు అరిగోస పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరం అన్నారు. కేసీఆర్ గారి పాలనలో సకాలంలో ఎరువులు, విత్తనాలు, నీళ్లు, కరెంట్ అందజేశారని గుర్తు చేశారు. జగిత్యాల సభలో ఎన్నికల సమయంలో కేసీఆర్ మాట్లాడిన పరిస్థితిలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గొచరిస్తున్నాయని కాంగ్రెస్



కు ఓటేస్తే గోస పడుతారని, రైతులకు రుణ మాఫీ, రైతు బంధు రాదని పేర్కొన్నరన్నారు. ఉమ్మడి సారంగాపూర్ మండలంలో ఇటీవల ఎండిన పంటలను చూశామని, టేలెండ్ గ్రామాలకు నీరందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి, మోరపల్లి లో తూములు మారమ్మత్తు చేయక నీరండే పరిస్థితి లేకపోవడంతో నీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సహకార సంఘాల పాలకవర్గలు రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని యూరియా ఇండెంట్ కోసం డబ్బులు కట్టిన యూరియా సరఫరా చేయడం లేదన్నారు. బఫర్ స్థాక్ నిల్వలు కూడా లేక పోవడం, ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. అధికారులకు పంటల సాగు వివరాలు అందుబాటులో లేకపోవడం వల్లనే యూరియా నిల్వల పై అవగాహనా, అంచనా లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమీక్ష జరిపి యూరి యాను అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. కేసీఆర్‌పై ఉన్న కోపాన్ని రైతులపై చూపించవద్దని విజ్ఞప్తి చేశారు. రైతు బంధావుడు రేవంత్ రెడ్డి అని చెప్పి పార్టీ మారిన ఎమ్మెల్యే, రైతులు పడుతున్న ఇబ్బందులపై ద్రుష్టి సారించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు అవసరం అయిన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు, పంటలు కాపాడుకునేందుకు అవసరం అయిన నీళ్లను విడుదల చేసి పంటలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, సందీప్ రావు జగిత్యాల బిఆరెస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద రావు, నాయకులు కమలాకర్ రావు,కల్లూరి హరీష్, గంగారెడ్డి,ఆది రెడ్డి తదితరులున్నారు.

# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

**సూర్య,రాయికల్**




రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు చేయగా, 36మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్‌కు వైద్యం కోసం తరలి వెళ్లారు అని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుముల గ్రామాల్లో విస్తరించాలన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 2036 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మ్యాకల రమేష్, కొమ్ముల ఆది రెడ్డి, బత్తిని భూమయ్య, కాటిపల్లి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు బొడుగం అంజిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, మండలోజు శ్రీనివాస్, బెక్కెం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, వైద్యులు ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్‌లు అందే రంజిత్, కటకం లవకుమార్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, విడిసి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, కొల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఫోరంల జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి

**సూర్య పెగడపల్లి**



మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా ఏ శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నట్లు జెడ్పి సీఈవో బి గౌతమ్ రెడ్డి పత్రికా ప్రకటనలు పేర్కొన్నారు. తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికలు నిర్వహించగా జిల్లా అధ్యక్షునిగా పెగడపల్లి ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాయికల్ ఎంపీడీవో చిరంజీవి, కోశాధికారిగా కోరుట్ల ఎంపీడీవో వి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా జగిత్యాల రూరల్ ఎంపీడీవో ఎన్ రమాదేవి, కమిటీ మెంబర్లుగా బి లచ్చాలు, ఆర్ పద్మావతి,ఇ స్వరూప, ఎం శంకర్, ఈసీ మెంబర్లు పి రవీందర్, సి ఎస్ రామ్ రెడ్డి, స్వాతి, కె ఎస్ వెంకటేశ్వరరావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘటితంగా సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననిసంఘం బలోపేతం చేస్తానని తెలిపారు.

## అడ్వాంట కంపెనీ వారి

# పీఏసీ 741 మొక్కజొన్న విత్తనాల క్షేత్రప్రదర్శన

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో కోసవేణి రాజేందర్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో అడ్వాంట కంపెనీ వారి పీఏసి 741 బ్రాండ్ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం ను క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో రైతులు తడి పొడి వర్షాకాలం, వసంతకాలంలో ఉత్పత్తుల ద్వారా ప్రయోజనం పొందుతారని రైతులకు అవగాహన కల్పించారు. పిఎసి 741 కొత్త తరం మొక్కజొన్న హైబ్రిడ్లు అధిక దిగుబడిని సాధించే లక్షణాలు కలిగి ఉంటుందన్నారు. విభిన్న పరిస్థితుల్లో అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారు. వచ్చే సీజన్లో మొక్కజొన్న విత్తనాలను మాత్రమే సాగు చేస్తామని రైతులు పేర్కొన్నట్లు కంపెనీ ప్రతినిధి సురేష్ తెలిపారు. అదేవిధంగా పిఎసి 741 మొక్కజొన్న రకం అధిక దిగుబడి వస్తుందని, రైతులందరూ పిఎసి 741 రకం మొక్కజొన్న విత్తనాలను వినియోగించుకోవాలని రైతు పోసవేణి రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ టెరిటరీ మేనేజర్ ప్రణీత్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, ఆదర్శ రైతు ముండ్ల రాజకుమార్, ప్రభాకర్, రాజన్న, రాజు, నర్సయ్య, కొమురయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన పీఎస్ఆర్

**సూర్య ఎండపల్లి**



మండలంలోని మృతి చెందిన వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (పీఎస్ఆర్) గురువారం పాత గూడూరు గ్రామానికి చెందిన ఉష్కమల్ల రాజేశం ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గొడిసెలపేట గ్రామానికి చెందిన యువరైతు ముస్కు రాజెంధర్ రెడ్డి కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ డెడ్ అయి మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే మృతిచెందిన వారి చిత్ర పటాలకు నివాళ్ళు అర్పించారు.ఈ కార్య క్రమంలో ఎలుక రాజు,గెళ్లు శేఖర్ బొడ్డు రామ స్వామి, చక్రపాణి, గోపు పోచయ్య, లక్కాకుల శ్రీనివాస్, రంగు తిరుపతి, జాడి రాజేశం, రాందేనీ కోటయ్య,విలాస్, అఖిల్, గోపతి నరేష్ మల్లేష్, రాజేందర్ రెడ్డి, సలీం, అజిత్ రేణు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్‌ని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**సూర్య ఇబ్రహింపట్నం**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్‌ని గెలిపించాలని కోరుతు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ మండల నాయకులు ప్రచారం నిర్వహించారు.కరీంనగర్,మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతు గ్రాడ్యుయేటలను కలిసి కరపత్రలను పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మెర్చా మండల అధ్యక్షుడు మాలేపు శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జి కోటగిరి వెంకటస్వామి, సినియర్ నాయకులు కోటగిరి ప్రభాకర్, అరె రమేష్, దేశెట్టి రవి,కోటగిరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్‌లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ యూఐడిఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెద్దపెల్లి జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలను తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు.



18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్‌లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయో మెట్రిక్ అప్ డేషన్ కోసం క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాధ శరణాల యాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెం ట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమా వేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఎల్ డి ఎం వెంకటేష్, ఈ డి యం కవిత, సీఐ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి పొందాలి

## - లహరి డిజైనర్ సంధ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు స్వయం ఉపాధి పొందాలని లహరి డిజైనర్ బోటిక్(పెద్దపల్లి) ప్రొప్రైటర్ పోలు సంధ్య అన్నారు.రామగిరి మండలం కలవచర్ల లో ఆర్.ఎస్.కే ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్న మహిళలకు ఎన్.ఎ.సి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గురువారం రెండో రోజు పురస్కరించుకుని ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు.ఎవరు ఊహించని విధంగా గొప్ప ఆలోచనతో ఎన్ని కోట్లు ఉన్నా సరే ఎవరు ధైర్యం చేయలేని విధంగా రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం అనే స్వచ్ఛంద సంస్థ



నిర్మించి దాని ద్వారా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, అన్నదానాలు,ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయాలు, ఆలయాలకు విరాళాలు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.ఐనప్పటికీ తన గ్రామంలోని నిరుద్యోగ యువతుల కోసం, ఆడబిడ్డల కోసం వారు స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా వారి కాళ్ల మీద వాళ్ళు నిలబడాలని తన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి, ట్రైనర్‌కు వేతనాలు చెల్లిస్తూ శిక్షణ పూర్తయ్యి ఎన్. ఎ. సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందే వరకు కూడా ప్రతిరోజు భోజనం పెడుతూ,ఇంకా తన గ్రామంలోని మహిళలకు ఏదో చేయాలని పరితపిస్తున్న రేండ్ల దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. కాగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణ తీసుకొని పరీక్షలు నిర్వహించి మహిళలకు విలువైన సర్టిఫికెట్లు అందజేయడం ద్వారా మహిళలు తాము ఎంచుకున్న కుట్టు మిషన్ రంగంలో ఆర్థిక పరంగా రాణించడానికి అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు, ఎన్.ఎ.సి ఇన్స్ట్రక్టర్ సబితా, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, కుట్టు మిషన్ ట్రైనర్లు శ్యామల, స్వప్న, కవిత, శివ పటేల్, మహేందర్ మహిళలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పట్టభద్రుల చూపు నరేందర్ రెడ్డి వైపు

## - విఎన్ఆర్ టీం మండల ఇన్చార్జి గోపగోని మల్లేష్ గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల చూపు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి విద్యావేత్త ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వైపు ఉందని కాల్వ శ్రీరాంపూర్ మండల విఎన్ఆర్ ఇన్చార్జి గోపగోని మల్లేష్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విద్యావేత్త ఆల్



ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి గెలుపుతో పట్టభద్రుల ఉద్యోగాల సమస్యలు పరిష్కార మవుతాయన్నారు.నరేందర్ రెడ్డి పరిచయం అక్కర్లేదని అందరికీ తెలిసిన వ్యక్తనీ, ఎంతో కష్టపడి ఎదిగిన ఆయన విద్యా రంగంలో అందించిన సేవలు మరువలేనివన్నారు. అనేక విద్యా సంస్థలు స్థాపించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు.మనందరికీ తెలిసినవాడు మనకు దగ్గరగా ఉండేవాడు నరేందర్ రెడ్డని మిగతా అభ్యర్థులు గెలిచిన తర్వాత కనబడని అభ్యర్థులని పేర్కొన్నారు.పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఆల్ఫోర్స్ ఉట్కూరి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

## పని వేళలకు అనుకూలంగా బస్సులు నడిపించాలి

**సూర్య మంథని**

ప్రభుత్వ కార్యాలయ పనివేళలకు అనుగుణంగా బస్సులు నడిపించాలని మంథని కాంగ్రెస్ నాయకులు డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. మంథని బస్ డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జీ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండారి ప్రసాద్, శ్రీనివాస్, బజారు మల్లేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో కొయ్యడ రాజయ్య యాదవ్, బాద్రపు శంకరయ్య, కొండి సాయిలు, బాద్రపు రాజమ్మలు ఇటీవల మరణించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వారి కుటుంబాలను పరామర్శించారు.వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సింగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రేణికుంట్ల రాజేశ్వరి తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. రేణికుంట్ల రాజేశ్వరి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రెండు లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించగా ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. రెండు లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## పాఠశాల పిల్లలకు విద్యాసామాగ్రి అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య తన సొంత ఖర్చులతో పిల్లలకు రూ. 3 వేల విలువైన విద్యాసామగ్రిని అందించారు. పాఠశాల పిల్లలకు అవసరమైన పలుకలు, బలపాలు, రాత పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఊషన్నపల్లి పాఠశాలలో పిల్లల మానసిక, శారీరక వికాసానికి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు కొనుకటి శ్రీవాణి, పిల్లలు, తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.



## యూత్ ఎక్సంజ్ ప్రోగ్రాంకు పత్తిపాక యువకుడు ఎంపిక

**సూర్య ధర్మారం**

నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఐదుగురు యువకులు ఎంపికయ్యారు. కేరళలోని తిరువనంతపురంలో జరగబోయే ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఫిబ్రవరి 21-02-2025 to 25-02-2025 జరగబోయే ఈ ఐదు రోజుల కార్యక్రమంలో వీరు పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎంపికైన ధర్మారం మండల్ పత్తిపాక గ్రామంనికి చెందిన యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ 963/2024 సభ్యుడు ముప్పిడి ఆదర్శ ఎంపికయ్యాడు.యువశక్తి యూత్ పత్తిపాక అద్వర్యంలో చేసే కార్యక్రమాలు వల్ల యూత్ సభ్యుడు ఎంపిక అవడం పట్ల వారికి యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేని మహేష్, అధ్యక్షులు సోను, ఉపాధ్యక్షులు ధీరాజ్ రిషి, యువశక్తి యూత్ సభ్యులు, పత్తిపాక గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సంబరాలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

8వ కాలనీ తెలంగాణ చౌరస్తాలో ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సంబరాలు చరిత్రలో మొట్టమొదటిసారిగా ఓబి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేలా చేసి కార్మికుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన రాష్ట్ర ఐటీ పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ప్రత్యేక అభినందనలు తెలిపిన ఓబి కాంట్రాక్ట్ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ శంకర్ నాయక్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఓబి కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యేకు, మంత్రికు విషయం తెలపడంతో, వారి సహకారంతో సంబంధిత కాంట్రాక్ట్ అధికారులతో మాట్లాడి ఓబి కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 2800 వందల రూపాయలు వేతనాలు పెంచేలా కృషిచేసిన మంత్రివర్యులు, రామగుండం శాసనసభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్క రాజు,అనుము రాములు, లక్ష్మణరావు, బొల్లం రాజు,బొగ్గుల రాజు, మహమ్మద్ రఫీక్ పాషా, తోట శ్రీనివాస్, రాకేం శ్రీనివాస్, కుమార్ నాయక్, రాజ్ కుమార్, తోట వేణు, పాల్గొన్నారు.



# 40 ఏండ్ల పాలనలో ప్రజలకు ఏం చేసిండ్లో చెప్పాలే

- ఓట్లు వేసిన ప్రజల గురించి ఆలోచన చేయర
- విదేశాల్లోనే మీ పరిశ్రమలు...ఇండస్ట్రీలా
- మీ పదవులు చూసి మేము మురిసిపోవుడా
- డీఎస్సార్ ఇండస్ట్రీలు మంథనిలో ఏర్పాటు చేయాలే
- మంథని ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బహిరంగ లేఖ

**సూర్య మంథని**



మంథని నియోజకవర్గ ప్రజలు 40 ఏండ్ల ఒక్క కుటుంబానికి అధికారం ఇస్తే మీ పాలనలో ప్రజలకు ఏం చేసిండ్లో సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నాయకునిగా, మంథని మాజీ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గ ప్రజల తరుపున బాధ్యతలను గుర్తు చేస్తూ మంథని ఎమ్మెల్యేకు బహిరంగ లేఖను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల కుటంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు ఎనిమిది సార్లు అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు. మంథని ఎమ్మెల్యేగా ఐదో సారి అవకాశం కల్పిస్తే ఐటీ మినిష్టర్ అయ్యారని, ఐటీ మినిష్టర్‌తో మంథని ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బావిస్తే కనీసం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన కూడా చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి అయిన తర్వాత అమెరికా వెళ్లి అక్కడి ఎన్ఆర్ఐలతో సమావేశం ఏర్పాటు చేసి పుట్టిన గడ్డకు మేలు చేయాలని కోరారని, అయితే 40ఏండ్లలో మంథని ఎమ్మెల్యే కుటుంబం పుట్టిన గడ్డకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. కనీసం ధన్వాడ గ్రామంలోని ఒక్క బేంచీ అయినా వేయించారా అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య తీర్చాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా విదేశాల్లోనే పరిశ్రమలు, ఇండస్ట్రీలు స్థాపించుకున్నారని అన్నారు. ఒక నియోజకవర్గంలో ఒక కుటుంబం 40ఏండ్లు పాలిస్తే ఆ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, పరిశ్రమలు, ఇండస్ట్రీలు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు మెరుపడుతాయని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఉందన్నారు. కేవలం మంథని అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. తాను బిజీగా ఉంటే తన తమ్ముడు ఇక్కడ అందుబాటులో ఉంటూ అన్ని చూసుకుంటాడని మంథని ఎమ్మెల్యే చెప్పాడని, కానీ తమ్ముడు ఏం చేస్తున్నాడో ప్రజలు గమనించాలన్నారు. మంథని ఎమ్మెల్యే, అయన తమ్ముని పేరిట ఆరు కంపనీలో డీఎస్ఆర్ సొల్యూషన్స్, డిటాస్ ల్యాబ్స్, డిటాస్ ఇన్రా్ఫ, స్పైరో ఇన్‌ఫ్రా, శ్రీపాద టెక్నాలజీస్ డాటా ఫార్మిక్స్‌లలో మంథని నియోజకవర్గం నుండి ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు. బెల్లంపల్లి లాంటి మారుమూల నియోజకవర్గానికి చెందిన ఓ కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయి పుట్టిన గడ్డపై మమకారంతో రెండు సాఫ్ట్‌వేర్ సంస్థలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తుంటే స్వయంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు కల్గిన మంథని ఎమ్మెల్యే కుటుంబం మాత్రం మంథనిపై మమకారం చూపడం లేదన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండలం కాంగ్రెస పార్టీకి మెజార్టీ ఇస్తుందని, అలాంటి కాటారం మండలాన్ని సైతం విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజవకర్గ ప్రజల పక్షాన మంథని ఎమ్మెల్యేను లేఖ ద్వారా కోరడం జరుగుతుందని, ఇప్పటికైనా మంథని నియోజకవర్గంలోని మంథనిలో ఒకటి, కాటారంలో ఒకటి ఐటీ కంపనీ, రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలన సాధ్యమే

**- లెప్రసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు**

**సూర్య జగిత్యాల**



కుష్టు వ్యాధి నిర్మూలన సాధ్యమే అని లెప్రసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు అన్నారు. గురువారం జిల్లాలోని కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లెప్రసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు వైద్య బృందం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తో జిల్లాలో లెప్రసీ కేసులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం కుష్టు వ్యాధి నిర్మూలన 2030 వరకు చేయాలని భావిస్తోంది కానీ 2027 వరకే ఈ వ్యాధిని లేకుండా చేయాలని తెలిపారు. కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుందని ఇది దీర్ఘకాలికంగా ఉండే ఒక అంటువ్యాధి దీనివలన అంగవైకల్యం కూడా సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. మందులు వాడని కుష్టు వ్యాధిగ్రస్తులు నుంచి తగ్గినప్పుడు తుమ్మినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. శరీరంలో ఉండే చల్లని ప్రదేశాలను కాళ్లు చేతుల్లో చేరుకుంటుంది. దీని యొక్క ఇంకుబేషన్ పీరియడు రెండు నుంచి ఐదు సంవత్సరాలు ఉంటుంది. నరాల చుట్టూ ఉండే మైలం షీటు ను నాశనం చేస్తుంది. అందువలన నరాలు వాపు, పట్టుత్వం కోల్పోయి అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది. కావున రాష్ట్రంలో ఆశా బేస్డ్ సర్వలెన్స్ లేప్రోసి సర్వేను చేపట్టడం జరుగుతుంది. ఇందులో ఇంట్లో ఎవరికైనా మచ్చలు ఉన్నాయా అని అడగడమే కాకుండా ప్రతి ఒక్క వ్యక్తిని ఫిజికల్ ఎగ్జామినేషన్ చేయవలెనని శరీరంపై పాలిపోయిన లేదా ముదురు ఎరుపు రంగు మచ్చలు ఉన్నట్లయితే పరీక్షించి వైద్యుల వద్దకు తీసుకురావాలని తెలిపారు. ఇంట్లో ఎవరైనా లేకపోయినా ఆశ మళ్ళీ ఆ ఇంటిని సందర్శించి ఆ వ్యక్తులను ఫిజికల్ ఎగ్జామినేషన్ చేయవలెనని సూచించారు. ఈ వ్యాధి వలన స్పర్శ కోల్పోయిన మచ్చలు, నరాల వాపు ,చర్మంపై నూనె పూసినట్టుగా ఉంటాయని, దీనిలో అల్నార్ రేడియస్ నరాలు ఇన్వాల్వ్ అవుతాయి కావున రిస్ట్ డ్రాప్ ఫుట్ డ్రాప్ జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా కంటిలో లాక్రిమల్ గ్రంధి నుండి కన్నీరు కన్ను అంతా వ్యాపించకుండా అందత్వం వచ్చే అవకాశం ఉంది. 1958లో జాతీయ కుష్టు వ్యాధి నివారణ ప్రోగ్రాం ను ఏర్పాటు చేసారు. మల్టీ డ్రగ్ తెరపి వచ్చినప్పటినుండి వ్యాది తగ్గుముఖం పట్టిందని 2005లో 20000 మందికి ఒకరి చొప్పున వ్యాధి బారిన పడుతున్నారు. 2027 వరకు పూర్తిగా నిర్మూలించాలని అందుకే రాష్ట్రమంతటా ఫోకస్డ్ లెప్రసి క్యాంపెయిన్ కార్యక్రమం నడిపిస్తున్నారని తెలిపారు. ప్రజలకు సరైన అవగాహన లేక సోషల్ స్టిగ్మాతో మందులు వాడడం లేదని వ్యాధి ముదిరిన తర్వాత వస్తున్నారని, ఈలోపే చాలామందికి వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దీనికి సంబంధించిన ఎం డి టి చికిత్స ఉందని బాధితులు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. జిల్లాలో ఉన్న ఆరోగ్య కార్యకర్తలు, మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా కార్యకర్తలు ప్రతినెల ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో ఫిజికల్ ఎగ్జామినేషన్ సర్వే చేపట్టాలని వ్యాదిగ్రస్తులు కనీసం రిఫ్యాంపిసిన్ ఒక డోస్ వేసుకున్న గానీ వ్యాధి వ్యాప్తి చేయలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ వైద్య అధికారులు డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్ రాష్ట్ర బృందం వెంకటరమణాచారి, వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్, సిహెచ్ఓ రాజశేఖర్, డిపిఎమ్ఓ లు శంకర్ నాయక్, కుతుబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన వీర్నపల్లి మండల నాయకులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల బీజేపీ సీనియర్ నాయకులు గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు దేవేందర్ రెడ్డి, మాజి మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు నరేశ్, విజయ్, అజెయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో బిజెపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కోర్టులో భారతీయ జనతా పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ Dr.బోగ శ్రావణి గురువారం అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు అనుమల కృష్ణ హరి, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జ్ అయ్యన్న గారి భూమన్న, జగిత్యాల నియోజకవర్గం గ్రాడ్యుయేట్స్ ప్రబారి అందాపూర్ రాజేష్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నలువాల తిరుపతి, జిల్లా కార్యాలయ కార్యదర్శి జింబర్తి దివాకర్, జున్ను రాజేందర్, మ్యాదరి అశోక్, బద్దెల గంగరాజం, దిటి వెంకటేష్, తిట్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

**- టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమ అసోసియేషన్ సభ్యులుగా ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు హరి ఆశోక్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక, తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల రాష్ట్ర నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మొహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, జిల్లా, డివిజన్,మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

**సూర్య కోనరావుపేట**



అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బావుసాయిపేట పరిధిలోని రామన్న పల్లెకు చెందిన గుంటి భూమయ్య (62) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతు న్నాడు. గత కొద్ది రోజులుగా ఆస్పత్రిలా చుట్టూ తిరుగుతున్నా తగ్గక పోవడంతో తీవ్ర మనోవేదనకు గురై భూమయ్య తెల్లవారు జామున ఇంటి ఆవరణలోని సీతాపలం చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడికి భార్య లచ్చవ్వ ముగ్గురు కుమా రులు ఉన్నారు. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతుదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

# దేశ ఆర్థిక వ్యవస్థ వినియోగాదారునిపై ఆధారపడి ఉంటుంది

## - శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. జాస్తీ రవి కుమార్

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**




అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఎ బి జి పి) స్వర్ణ (50 వసంతాలు)జయంతి ఉత్సవాల ముగింపులో భాగంగా గురువారం రోజున తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్‌లో వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.జాస్తీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని, వస్తువుల కొనుగోలు విషయంలో తగిన అవగాహన కలిగి ఉండాలని, మార్కెట్లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ప్రతి వ్యక్తి కొనుగోలు సందర్భంగా క్యాష్ బిల్ తీసుకొని అవసరమైన టాక్స్ కట్టినట్లయితే మోసపోకుండా ఉండే అవకాశం తో పాటుగా మనం కట్టిన టాక్స్ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా, ప్రభుత్వం వెచ్చిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ఉంటుందని తెలిపారు. అనంతరం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ ప్రకటించారు. అధ్యక్షులుగా నలువాలా రాజేందర్, ఉపాధ్యక్షులు హరి ప్రసాద్, భగవాన్ రెడ్డి, గంద్ర సత్యనారాయణ రావు, కార్యదర్శి సురభి శ్రీధర్, సహాయ కార్యదర్శులు చిదురాల రామ్ మోహన్, రాపర్తి శ్రీనివాస్, కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శి కొత్త కొండ సాయికృష్ణ సభ్యులుగా దండే శ్రీనివాస్, అన్నాడి అశోక్ రెడ్డి, కంది శ్రీనివాస్, అంజిరెడ్డి, కుమారస్వామిలు ఎన్నికయ్యారు.ఈ కారిక్రమంలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ జాయింట్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి, అఖిల భారతీయ గ్రహాక్ పంచాయత్ బాద్యులు నాగమల్ల సురేష్, నలువాల రాజేందర్, గంద్ర సత్యనారాయణ రావు, సురభి శ్రీధర్, హరి ప్రసాద్, కొత్తకొండ సాయి కృష్ణ,చిదురాల రామ్ మోహన్, అంజిరెడ్డి, కుమారస్వామి, కట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ప్రభుత్వం ద్వారా మౌళిక సౌకర్యాలు కల్పించండి

## - అధికారులకు ఎంఐఎం నేతల వినతి పత్రం

**సూర్య కరీంనగర్ టౌన్**



మార్చి 2వ తేదీ నంచి పవిత్రమైన రమజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నగరంలోని అన్ని మస్జిదుల వద్ద, ముస్లిం కాలనీల్లో అధికారులు చేయాల్సినటువంటి ఏర్పాట్లపై కరీంనగర్ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు, టౌన్ ఏసీపీకి, నగరపాలక సంస్థ కమిషనర్‌కు జిల్లా ట్రాన్స్కో ఎన్పీడీసీఎల్ ఎస్ఈలకు గురువారం వినతిపత్రాలు అందజేశారు. రంజాన్ పండగ ఏర్పాట్లకు ప్రభుత్వం ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ నెలలో నగరంలో ముస్లిం కాలనీల్లో, మస్జిద్ లలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదుల వద్ద నీటి ట్యాంకర్ల ఏర్పాటు చేయడంతో పాటు, నగరంలో నీటి ట్యాంకర్ల కొరత లేకుండా చూడాలని సూచించారు. నగరంలో కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయలు, హెూటల్స్, హరీస్ స్టాల్స్ లకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, పుట్ పాత్‌ల వద్ద అమ్ముకునే చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌కు నగరపాలక సంస్థ కమిషనర్కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. వేసవికాలం దృష్ట్యా రంజాన్ నెలలో నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు లోడ్ పడినపుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్, ఏసీపీలు మాట్లాడుతూ రంజాన్ నెలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని సూచించారు. మసీదుల వద్ద శామియానాలు, వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా,అజర్ దబీర్,వివిధ డివిజన్ల అధ్యక్షులు సాజిద్, అబ్దుల్లా ఆసిమ్, మాజీ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జాతీయ ఎన్నికల కమిషన్ నియమకం

## - సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జాతీయ ఎన్నికల కమిషన్ నియమించడం బిజెపి ప్రభుత్వానికి తగదు. కోర్టు జడ్జిమెంట్ ఇవ్వకముందే ఎన్నికల కమిషన్‌ను ఎలా నియమిస్తారు అని మోడీ ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ నేత చాడ వెంకట రెడ్డి ప్రశ్నించినారు.గురువారం కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం దీనిపై చర్చించి నిర్ణయించాల్సిన అవసరం ఉందని గతంలో ప్రధాన న్యాయమూర్తినే సెలక్షన్ కమిటీ నుండి తీసివేసిన మోడీ ప్రభుత్వం నియామకానికి సంబంధించిన నియమ నిబంధనలను తుంగలో తొక్కుతుందని,కమిషన్ ఏర్పాటులో ప్రధాని,ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన న్యాయమూర్తి ఉండే కమిటీలో చర్చించకుండా ఏకపక్షంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసి జ్ఞానేశ్వర్ ను నియమించడం బిజెపికి తగదని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కోర్టులో కేసు విచారణ జరుగుతూ జడ్జిమెంట్ రాకుండానే కమిషన్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం కాదని చాడ అన్నారు.గత శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ ఎన్నికల అవగాహన చేసుకుని నేటికీ అది కొనసాగిస్తున్న క్రమంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్,మెదక్ సిపిఐ నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బామండ్ల పెల్లి యుగేందర్,న్యాలపట్ల రాజు,బోనగిరి మహేందర్,నాయకులు మామిడపెల్లి హేమంత్ కుమార్,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డిమాండ్ల సాధనకు ఎల్ఐసి ఉద్యోగుల ఒక గంట సమ్మె

**సూర్య కరీంనగర్ టౌన్**



భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి లో వెంటనే క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ కేడర్ల లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, అలాగే రద్దు చేసిన యూనియన్ గుర్తిం పు పునరుద్ధరించాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు ఒక గంట పాటు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ రెండు డిమాండ్ల సాధన కోసం జాతీయస్థాయిలో యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు ముందు నిర్వహించిన ధర్నాలో డివిజనల్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్ని నిర్వీర్యం చేసే దిశలో భాగంగా ప్రభుత్వం, ఐ.ఆర్.డి.ఏ.ఐ అనే శిఖండిని ఉపయోగిస్తూ ఎల్ఐసి మీద దాడి చేస్తున్నదని ఉద్యోగులపై పడుతున్న అదనపు భారాన్ని పరిగణంలోకి తీసుకోవడం లేదని ఆరోపిస్తూ పాలసీదారులకు మరింత మెరుగైన సేవ అందించడం కోసం క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ కేడర్లలో వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతం మాట్లాడుతూ అనేక తరాలుగా ఉద్యోగులు చేసిన గొప్ప సేవ ఫలితంగానే ఎల్ఐసి ఈ స్థాయికి చేరిందని దేశానికి ఆర్థిక వెన్నుతన్నుగా నిలిచిందని ఉద్యోగుల నియామకాలు వెంటనే చేపట్టాలని యూనియన్ చేసే పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈ ధర్నాను ఉద్దేశించి డివిజనల్ నాయకులు వామన్ రావ, సూర్య కళ సత్తయ్య బసవేశ్వర్‌లు ప్రసంగించారు. ఈ ధర్నాలో డివిజనల్ నాయకులు అనుపమ, శ్రీలత,డివో యూనిట్ నాయకులు మహేష్,ప్రభాకర చారి,బ్రాంచ్ 1నాయకులు డి శ్రీనివాస్,బి శ్రీనివాస్,బ్రాంచ్ 3నాయకులు వెంకటస్వామి,రాజ నరసింగ రావులతోపాటు డివిజనల్ ఆఫీస్ బ్రాంచ్ వన్,బ్రాంచ్ 2ఉద్యోగులు పాల్గొన్నారు.

### శ్రీ సరస్వతీ శిశు మందిర్

# పాఠశాలను సందర్శించిన గంగాధర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్‌ను శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సేవా సహా ప్రముఖ్ గౌరిగారి గంగాధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క గొప్పతనాన్ని,భారత స్వాతంత్ర్య ఉద్యమంలో తన పాత్ర విశేషాలను వివరించారు. కృష్ణానగర్, బొమ్మకల్, గుంటూరుపల్లి, గోపాలపూర్‌లో పాఠశాల ద్వారా నిర్వహింపబడుతున్న బాల సంస్కార కేంద్రాల ప్రముఖులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండ గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్య సాగర్, తాటి రాజేశ్వరరావు, గట్టు శ్రీనివాస్, చందా సుధాకర్, శ్రీరాం మొండయ్య, కేశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# ఉపాధ్యాయుల చూపు మల్క కొమురయ్య వైపు

## - సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని ఉపాధ్యాయులు మల్క కొమరవెయ్య వైపు చూస్తున్నారని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని గుండ్లపల్లి గునుకుల కొండాపూర్ గ్రామాలలో మల్క కొమురయ్య గెలుపు కోసం ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు మల్క కొమురయ్య గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. సిపిఎస్ ఉద్యోగులు మల్క కొమురయ్య వెంటే ఉన్నారని అన్నారు. సిపిఎస్ ఉద్యోగులంతా మల్క కొమురయ్య గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలన్నా సిపిఎస్ విధానం రద్దు కావాలన్నా మల్క కొమురయ్య గెలవాల్సిందేనని అన్నారు. ఉపాధ్యాయుల ప్రశ్నించే గొంతుకగా మల్క కొమరయ్య అవుతారని అన్నారు. ఈనెల 27న జరిగే ఎన్నికలలో మల్క కొమరయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి సాగర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర లో పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన

## - సంతృప్తి వ్యకం చేసిన బృందం

**సూర్య గంగాధర**



జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి నరేంద్ర విద్యాలయంలో పదవతరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను తనఖీ బృందం పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసింది. ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం 20 మార్కులకు రికార్డులు రాయాలి. పాఠశాల బోధకులు రికార్డులు పూర్తిచేయించి సూచించిన నాలుగు స్థాయిలలో పిల్లల సామర్థ్యాన్ని బట్టి మార్కులు ఇవ్వవచ్చు. ఇలా నాలుగు ఫార్మాటివ్‌ల సగటు మార్కుల ఆధారంగా ఫైనల్ మార్కులు కలిపి 20 మార్కులకు ఆయా సబ్జెక్టు లకు మార్కులు కేటాయింపు ఆధారంగా లెక్కిస్తారు. పదవతరగతి పరీక్షల బోర్డు ఆదేశాల మేరకు ఆయా జిల్లా విద్యాశాఖ ఆదేశాల ప్రకారంగా మార్కుల పరిశీలన బృందాలు పాఠశాలల కేటాయింపు ఆధారంగా పాఠశాలాలకు వెళ్లి పరిశీలిస్తారు. ఇందులో భాగంగా గురువారం నరేంద్ర విద్యాలయంలో గట్టు భూత్కూర్ ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాష్ బృందం అంతర్గత మార్కులు తనఖీ చేశారు. సంతృప్తి చెందిన ఇట్టి మార్కులను పరీక్షల బోర్డు ఆదేశాల మేరకు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. తనిఖీ బృందంలో ఎస్.పి.శ్రీనివాస్, సంపత్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కారాస్పాండెంట్ జి. రాజేశం, గోపాల్ రెడ్డి, పదవతరగతి సబ్జెక్టు బోధకులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విస్తృత ప్రచారం

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గన్నేరువరం మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు గునుకుల కొండాపూర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు.పట్టభద్ర ఓటర్లను కలిసి బీజేపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులూ ఏలేటి చంద్ర రెడ్డి, శేఖర్, బూట్ల సంపత్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

## - ఇసుక అక్రమ రవాణా సమర్థవంతంగా అరికట్టాలి
## - నేర సమీక్షలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక త్రవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, అధికారులను అదేశించారు. జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గంజా





యి కేసులలో నిందితులుగా ఉన్న వారి యొక్క కదలికలు గమనిస్తూ స్పెషల్ డ్రైవ్,తనిఖీలు నిర్వహించి గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు. రానున్న శివరాత్రి, హెూలీ, వివిధ జాతర లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.నేర నియంత్రణలో బాగంగా సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏదైనా నేరం జరిగినప్పుడు ఆ యొక్క క్రైమ్ సీన్లో తీసుకోవాల్సిన చర్యల గురించి ఫోరెన్సిక్ సైన్సు లేబరేటరీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు చే నమూనాలను ఫార్వార్డ్ చేయడం, నేర స్థలంలో సేకరించిన సాక్ష్యాలను శాస్త్రీయంగా పరిశీలించటం, డీఎన్ఏ, రక్తం, వేలిముద్రలు, రసాయనిక అవశేషాలను పరీక్షించడం, నేరస్థులను గుర్తించడం, నేరానికి సంబంధించిన ఆధారాలను సేకరించడం, విషప్రయోగం, మాదక ద్రవ్య వినియోగం వంటి కేసుల్లో రసాయన పరీక్షలు చేయడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ యొక్క సమావేశంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పిలు రఘు చంధర్, రాములు, రంగా రెడ్డి, డి సి ఆర్ బి, ఎస్బి, ఐటీ కోర్, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్, రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్,వేణు, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్, ఎస్.ఐ లు, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో భద్రత సూత్రాలను పాటించాలి

## - డైరెక్టర్(పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో భద్రత సూత్రాలను పాటించాలని డైరెక్టర్(పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మందమర్రి ఏరియా, బెల్లంపల్లి రీజియన్లోని వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు భద్రతపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్లో గురువారం సింగరేణి బెల్లంపల్లి రీజియన్, (మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి) ఏరియాల జి.ఎం లకు, ఏరియా సేఫ్టీ అధికారులకు, గుర్తింపు,సంఘం నాయకుల కు, బెల్లంపల్లి రీజియన్లోని అన్ని గనుల, డిపార్ట్ మెంట్ల ఫిట్ సెక్రటరీలకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు, ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్(పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు, డి.ఎం.ఎస్ (ఎలక్ట్రికల్) బిశ్వనాథ్ బెహరాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు ముందుగా మౌనం పాటించి కార్యక్ర



మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ప్రదేశాలలో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ల ను అనుసరించి, గనుల, డిపార్ట్ మెంట్ల వారీగా భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలని,బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో మన సేఫ్టీ మన బాధ్యత అని మనతోపాటు మన తోటి కార్మికులకు కూడా రక్షణ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఇక్కడ సేఫ్టీ మెనేజ్ మెంట్ ప్లాన్ ఆవశ్యకత, దాన్ని అమలు పరచటం గురించి ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించామని తెలిపారు. పని ప్రదేశాలలో రక్షణను పాటిస్తూ, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ అధికారులు, ఉద్యోగులకు రక్షణపై అవగాహన కల్పిస్తూ అందరూ అంకిత భావంతో పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం మందమర్రి జిఎం జి. దేవేందర్ అధ్యక్షతన నిర్వహించగా బిపిఏ రీజియన్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, శ్రీరాంపూర్ జిఎం మునిగంటి శ్రీనివాస్, జి.ఎం బెల్లంపల్లి ఎం నరేందర్, ఏఐటీయూసీ ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, డిడిఎంఎస్ (మైనింగ్) కే.ప్రేమ్ కుమార్, (డిడిఎంఎస్ మెకానికల్) దిలీప్ కుమార్, ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏఐటియుసి మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటియుసి బెల్లంపల్లి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,అన్ని ఏరియాల సేఫ్టీ అధికారులు, గుర్తింపు,సంఘాల నాయకులు, అన్ని గనుల, డిపార్ట్మెంట్ల ఫిట్ సెక్రటరీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు నిట్టూరు విద్యార్థులు ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**



డిసెంబరు 1న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమెన్స్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ముక్కెర సంధ్య, జంజిరాల రూపప్రియ, అట్ల సంకీర్తన, బొంకూరి వెన్నెల, అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో ఈనెల 20,21 22 23 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిట్టూరు ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, పి ఈ టి పిట్ట భాస్కర్ సిఆర్పి కుంబాల సుధాకర్ వీరిని అభినందించారు.

## మజీద్ కమిటీ అధ్యక్షునిగా సయ్యద్ సమీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మజీద్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ సమీ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎలక్షన్ ఆఫీసర్ ముంతాజ్ బాధ్యతలను అప్పజెప్పారు.ఈ సందర్భంగా సయ్యద్ సమీ మాట్లాడుతూ నాకు ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఇకపై నా బాధ్యతను నిర్వహిస్తూ అందరి సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సయ్యద్ సలీం, షేక్ యూసుఫ్,రీనా బాబా,ఖాదర్,రఫీ, అక్రమ్, సోహెల్, ముంతాజ్, మునీర్,మెహమూద్, ఫయాజ్,ముజీబ్,షాదాబ్,అంజద్ పాల్గొన్నారు.

## గాలిపల్లి స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

**సూర్య, ఇల్లంతకుంట**



కేశవేని అన్విత ఎండ్ర సంజన



చక్రాల వినయ్ బుర్ర హర్షవర్ధన్ సుధగోని అఖి

మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇరువురు విద్యార్థిని,ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మేకల పావని, వ్యాయామ ఉపాధ్యాయుడు సానా బాబు ప్రకటనలో గురువారం తెలిపారు.కబడ్డీ అసోసియేషన్ 34వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీల్లో బాలుర విభాగంలో 9వ తరగతి చదువుతున్న సుధగోని అఖిల్, బుర్ర హర్షవర్ధన్, చక్రాల వినయ్, బాలికల విభాగంలో 8వ, తరగతి చదువుతున్న కేశవేణి అన్విత, ఎండ్ర సంజనలు ఎంపికై,గాలిపల్లి లో ఈనెల 16న జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. గురువారం 20 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ఈతరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్, ఎంద్ర చింటు, గ్రామస్తులు అభినందించారు.

## హంసనీతి శతకం పుస్తకము ఆవిష్కరణ

**సూర్య బోయినిపల్లి**



హంసనీతి శతకము పుస్తకమును గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ విలాసాగర్ హై స్కూల్ హెచ్ఎం బొలగం శ్రీనివాస్, కొను భూమయ్యతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలనూరులో తెలుగు పండిట్గా పనిచేస్తున్న ఈ పుస్తకం రచించిన గుర్రం అంజయ్యను అభినందించారు.శతకంలో కవి సంఘనీతి,రీతులను కవి చక్కగా వివరించారని విద్యార్థులకు ఉపయోగపడేలా ఉందని అతిథులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి, తంగళ్లపెల్లి, ఇల్లంతకుంట మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో పలువురికి గాయాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**




పిచ్చి కుక్కల దాడిలో 8 మందికి గాయాలైన సంఘటన సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సుందర నగర్ లో చోటుచేసుకుంది.సిరిసిల్ల పట్టణ కేంద్రంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. సుందరయ్య నగర్ లో పిచ్చికుక్కల దాడిలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి.సిరిసిల్ల అర్బన్ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్నారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని సుందరయ్య నగర్ లో పిచ్చికుక్కలు దాడికి పాల్పడుతున్నాయి. గురువారం ఉదయం రోడ్డుపై ఆడుకుంటున్న పిల్లలపై ఒక్కసారిగా కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.ఇందులో ఎనిమిది మందికి గాయాలయ్యాయి వీరిని దగ్గరలోని అర్బన్ హెల్త్ సెంటర్ కు తరలించి చికిత్స చేయిస్తున్నారు. కుక్కల బారినుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉత్సవ కమిటీ సభ్యుడిగా పులి రాంబాబు గౌడ్

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ పార్వతీ రాజ రాజేశ్వర స్వామి సన్నిధానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు జరగనున్న మహాశివరాత్రి జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీని నియమించింది. ఈ ఉత్సవ కమిటీలో సభ్యునిగా వేములవాడ పట్టణానికి చెందిన పులి రాంబాబు గౌడ్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, పులి రాంబాబు గౌడ్ సేవలను గుర్తించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పులి రాంబాబు గౌడ్ ను వేములవాడ శ్రీ పార్వతీ రాజ రాజేశ్వర స్వామి మహాశివరాత్రి జాతర మహోత్సవాల కమిటీ సభ్యునిగా నియమించారు.తనను ఉత్సవ కమిటీ సభ్యునిగా నియమించుటకు ఎంతగానో తోడ్పడిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు ఈ సందర్భంగా పులి రాంబాబు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాట ఉధృతం చేయడం జరుగుతుందని అఖిల భారత తపాలా ఉద్యోగుల గ్రూప్ – సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు. మహేందర్ అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో మూడో రోజు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ చట్టం – 2023 వల్ల పోస్టల్ సేవలు ప్రైవేట్ కార్పొరేట్ పరం కానున్నావని, పోస్టల్ చట్టం – 2023 సెక్షన్ 9, సెక్షన్ 10 ప్రకారం ప్రజల గోప్యతకు భంగం వాటిల్లే ప్రమాదముందని అన్నారు. ప్రజలకు జవాబుదారి తనంగా ఉన్న తపాలా వ్యవస్థను చట్టం లోని సెక్షన్ 10 ద్వారా తప్పించే ప్రయత్నం జరుగుతుందని, అందుకే 150 సంవత్సరాలుగా ప్రజా సేవకే పేరొందిన వ్యవస్థను నిర్వీర్యం చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం తెచ్చిన ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేవరకు పోరాటం చేయడమే అని, నమ్మకానికి మారు పేరైన పోస్టల్ వ్యవస్థను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవడమే ఉద్యోగుల ప్రధానమైన డిమాండ్ అని అన్నారు. 8వ వేతన కమిటీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి 1 జనవరి 2026 నుండి అమలు చేయాలని, ఎన్.పి.ఎస్, యూపిఎస్ పెన్షన్ స్కీములను రద్దు చేసి ఓపిఎస్ పెన్షన్ ను యధావిధిగా పునరుద్ధరణ చేయాలని, గ్రామీణ డాక్ సేవకులను రెగ్యులర్ ఉద్యోగులుగా హోదా కల్పించి పెన్షన్, గ్రాట్యుటీ, ఆరోగ్య పథకం వర్తింపచేయాలని అన్నారు. ఉద్యోగుల డిమాండ్ల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దశలవారి పోరాటం తర్వాత మార్చి 18 నుండి పోస్టల్ ఉద్యోగుల దేశవ్యాపిత నిరవధిక సమ్మె జరగబోతుందని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె జరగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ – సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజనీకాంత్, మాజీ కార్యదర్శి చందనాల గోపి కిషన్, బత్తిని రాజ్ కుమార్, చిలుకమారి ప్రవీణ్, కోలా సందీప్, సామల వేణు గోపాల్, శివంసింగ్, గ్రూప్ – డి డివిజన్ కార్యదర్శి బానోత్ తిరుపతి నాయక్, సంకటి హరీష్, గ్రామీణ డాక్ సేవక్ నాయకులు సతీష్, స్వామి, రాజేష్, శివాజీ, అపూర్వలు పాల్గొన్నారు.

## రైతుల వెతలు పట్టని ప్రభుత్వం

**- యూరియా కోసం రైతుల తండ్లాట పట్టించుకోని అధికారులు**

**సూర్య, రాయికల్**



రైతులకు అండగా నిలుస్తానని ప్రగల్భాలు పలుకుతున్న నాయకులు,రైతులు అవస్థలు పడుతుంటే పట్టించుకోవడంలేదని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.రైతుల కోసం కృషి చేస్తున్నానని చెప్పే నాయకుల తప్ప,మా రైతుల కష్టాలు తీర్చే నాయకుడు కనబడడం లేదని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.రాయికల్ మండలంలో గత కొన్ని రోజుల నుండి మొక్కజొన్న, వరి పంటలు సాగు చేసిన రైతులు యూరియా కోసం పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు. జగిత్యాల జిల్లాలో రైతులు యూరియా ఎరువుల కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో మొక్కజొన్న,వరి చెరుకు పొట్ట దశలో ఉండటం వల్ల అత్యవసరంగా అవసరమైన యూరియా సరఫరాలో జాప్యం ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.వేసవికాలం పంటలకు సరిపోయే యూరియా నిల్వ ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం తో రైతులకు అవస్థలు తప్పడం లేదు.ప్రభుత్వం అందించాల్సిన యూరియా సరఫరా కాకపోవడంతో,ప్రైవేట్ వ్యాపారులతో మోసపోయే పరిస్థితి నెలకొంది. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు యూరియా కొనాల్సిన పరిస్థితి ఉందనీ, ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు.

**- యూరియా సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేపడుతాం. సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి.**

ప్రభుత్వం యూరియా సమస్యను త్వరగా పరిష్కరించకపోతే,రైతుల తరఫున పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళనలో చేపడతామని బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి డిమాండ్ చేసారు.

## రోడ్డు ప్రమాదంలో అడ్రియాల గని అసిస్టెంట్ ఫోర్ మెన్ మృతి

**- అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి పడిన ద్విచక్రవాహనం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని కల్వచెర్ల బ్రిడ్జి మీద నుంచి పడి ఉరగొండ రాజ్ కుమార్(38) గురువారం ఉదయం మృతి చెందారు. రాజాపూర్ స్వగ్రామం అయిన రాజ్ కుమార్ సెంటినరీ కాలనీ క్వార్టర్ లో నివాసం ఉంటున్నారు. తన బంధువుల వివాహ వేడుకలకు బుధవారం రాత్రి పెద్దపల్లి ప్రాంతంలోని రాంపెల్లి కి వెళ్లారు. తెల్లవారుజామున సెంటినరీ కాలనీ కి వస్తున్న క్రమంలో కల్వచెర్ల హనుమాన్ టెంపుల్ దాటగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి వాగు లో పడ్డాడు. తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఈయనకు భార్య లత, కుమార్తె రిషిత(8), సిరిచందన(13) ఉన్నారు. ఈయన అడ్రియాల గనిలో మెకానికల్ అసిస్టెంట్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 'బాయి బాట' స్ఫూర్తి...

**- 11-ఏ గనిలో రికార్డ్ బొగ్గు ఉత్పత్తి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సిఅండ్ఎండి నేనావత్ బలరాం 'బాయి బాట' స్ఫూర్తి...11-ఏ గనిలో రికార్డ్ బొగ్గు ఉత్పత్తి తోడ్పడింది. జీడీకే-11-ఏ గనిలో బుధవారం రికార్డు స్థాయిలో 5500 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని జిఎం దొనకొండ లలిత్ కుమార్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 13వ తేదీన సిఅండ్ఎండి నేనావత్ బలరాం, నూతన డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), డి.సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం)లు బాయి బాట కార్యక్రమం నిర్వహించి ఉద్యోగులను రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని తెలియపరిచారు. దీనికి స్పందించిన 11-ఏ ఉద్యోగులు ప్రతి రోజు 2800 టన్నుల బొగ్గు తీస్తుండగా ఈ ఒక్క రోజు మాత్రం 5500 టన్నుల బొగ్గు తీసి రికార్డు సృష్టించారు. వారిని అధికారులు అభినందించారు.

## జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి

**- జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం**

**- టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా**

**- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం**

**సూర్య వేములవాడ**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్ -143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ లాయక్ పాషా, టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్ లను గురువారం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘం బలోపేతం కోసం, సభ్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. యూనియన్ అభివృద్ధి,పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం పాటుపడతానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తానని, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే నా ధ్యేయమని అన్నారు. తనను సన్మానించిన పాత్రికేయులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్, విష్ణు దేవరాజ్, నాగి సంతోష్, షబ్బీర్, రియాజ్ సంటి రాజేందర్ హరీష్, శ్రీకాంత్, గంగాధర్ ఇమ్రాన్, నయిం, రాజు, గంగాధర్, జునైద్, ఫాహద్, ముషాహిద్, సోహెల్, బాలాజీ, శ్రావణ్ అన్నారు.

## పాడి రైతుల ఆందోళన

**సూర్యకోనరావుపేట**

అగ్రహారం మిల్క్ డైరీ ప్లాంట్ ను అధికారులు సీజ్ చేయడంపై పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అగ్రహారం మిల్క్ డైరీ ప్లాంట్ సీజ్ చేయడంతో కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లోని పాల సేకరణ కేంద్రాలను నిర్వాహకులు బంద్ చేశారు.దీంతో పాడి రైతులు పాల డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి పాల సేకరణకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని పాడి రైతులు కోరుతున్నారు.

## విరాళం అందజేత

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో జరిగే రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే జాతర మహోత్సవానికి మాజీ జెడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి 5016 రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పూర్మాని మంజుల మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున జరిగే జాతర మహోత్సవానికి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. మాజీ జెడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుకు విచారణ చేపట్టిన ఎంపీడీవో

**- చేతిపంపు, ఆక్రమణకు గురి కాలేదు - ఎంపిడిఓ ప్రదీప్**

**సూర్య చందుర్తి**



చందుర్తిలో ఆక్రమణకు గురైన చేతిపంపుపై కలెక్టర్‌కు కోన శ్రీనివాస్ చేసిన ఫిర్యాదు గ్రామంలో చర్చనియాంశంగా మారింది. అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న అధికారులు పట్టించుకోవడం లేదంటూ సదరు వ్యక్తి కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. స్థానిక గ్రామపంచాయతీలో ఎంపీడీవో ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు, విచారణలో తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎంపీడీవో,కార్యదర్శులపై చేసిన ఆరోపణలు తప్పేనని, కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో సంతకం పెట్టినవారు అందులో ఏమి రాసి ఉందో తెలియకుండానే మేము అందులో సంతకం పెట్టామని ఎంపీడీవో ముందు సమాధానం ఇచ్చారు, ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు, ఎంపీడీవో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని కానీ ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని ప్రధాన రహదారి అయిన రాజీవ్ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా గ్రామపంచాయతీ తీర్మానంతో సెట్ బ్యాక్ చేస్తామని అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని తక్కల్లపల్లి మాజీ సర్పంచ్ ముప్పారపు దేవమ్మ తాటిపల్లి గ్రామానికి చెందిన పెద్ద బాబు అలాగే లంబాడి పల్లి నూకపల్లి గ్రామానికి సిరిగిరి సాయిలు స్రవంతి వివిధ కారణాలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు,పోతారం సింగల్ విండో చెర్మన్ సాగర్ రావు,ముత్యంపేట మాజి సర్పంచ్ తిరుపతి,గొడుగు కుమార్ స్వామి, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, నాయకులు పాలకుర్తి లక్ష్మణ, బెజ్జంకి చిన్న దుర్గయ్య, ఉత్తేం గంగాధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరు పాటుపడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.గురువారం మండల పార్టీ నాయకులకు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంకే జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని అన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి, వీరబత్తిని శోభారాణి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెల్మ లక్ష్మారెడ్డి, మల్యాల తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్‌లు ముత్యాల రామ్ లింగారెడ్డి, తొట్ల చంద్రశేఖర్, జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శనిగరం తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ, చారి మ్యాక లక్ష్మణ, ముత్యాల నర్సింహారెడ్డి, శ్రీ కోటి శ్రీకాంత్, కోలకాని మారుతి దిండు, ప్రవీణ్ కుమార్ కటికం వినయ్ దూడం రామాంజనేయులు సుల్తాన్ సుదర్శన్ గుర్రం వెంకన్న గౌడ్ తాళ్ల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకో

**- పరిపక్వత, నీతిలేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావు - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హితవు పలికారు. బిజేపీ అంతర్గత మిత్రుడు కేసిఆర్ నిర్వాకం వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలయ్యింది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్నివర్గాలను ఆదుకుంటూ ప్రజా పాలన అందిస్తే చూస్తూ ఓర్వలేక బండి సంజయ్ అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు మద్దతుగా సుడా చైర్మన్ ను విమర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ గుజరాత్ లో నాడు ఎమ్మెల్యే కాకముందే ముఖ్యమంత్రి అయ్యారని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా బండి సంజయ్ ఓడిపోలేదా అని, అంతమాత్రాన వీరిద్దరికీ కూడా రాజకీయ పరిపక్వత లేనట్టేనా మాజీ మేయర్ సునీల్ రావు అర్థం చేసుకున్నట్లు ఉందని అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి సునీల్ రావు పై ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బిజెపియేతర పక్షాలు విమర్శలు చేస్తే కౌంటర్ ఇచ్చేందుకు నిన్న గాక మొన్న వచ్చిన మాజీ మేయర్ సునీల్ రావే దిక్కవడం చూస్తుంటే, బిజెపి పార్టీలో గత కొన్నాళ్ల నుంచి నాయకులుగా కార్యకర్తలుగా కొనసాగుతున్న వాళ్లు నుంచి కనీస స్పందన లేకపోవడం, బండి సంజయ్ బిజెపిలో బలహీన పడ్డట్లు కనిపిస్తోందన్నారు. క్రమశిక్షణ, పరిపక్వత లేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మేయర్ పదవి ఇప్పించాలని వినోద్ కుమార్ ను కరీంనగర్ అభివృద్ధి ప్రదాత స్మార్ట్ సిటీ ప్రధాన సునీల్ రావు ఈరోజు బిజెపిలో చేరగానే బండి సంజయ్ ని అదే నోరుతో కరీంనగర్ అభివృద్ధి ప్రదాతగా పోల్చడం రాజకీయ వ్యభిచారానికి నిదర్శనం అని అభివర్ణించారు. ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చే సునీల్ రావు ను చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతుందని నీ డోర్ల సంగతి అవినీతి బాగోతం బహిర్గతం చేస్తే నువ్వు తట్టుకోలేవని హెచ్చరించారు. బిజెపిలోకి గతంలో వెళ్లిన నాయకులు ఎక్కడున్నారో నీకు కూడా అదే గతి పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని చూసిన సునీల్ రావు ను కాంగ్రెస్ పార్టీ తిరస్కరిస్తేనే బిజేపీలో చేరాడని మురికి నీటిని కలుపుకోవడానికి పార్టీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ స్వార్థం కోసం కండువాలు మార్చే సునీల్ రావు గత 35 సంవత్సరాల నా రాజకీయ జీవిత చరిత్ర తెరిచిన పుస్తకం అని కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల కండువా భుజాన వేసుకున్న నేను ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా గానీ పార్టీని వీడకుండా నిబద్ధతతో పని చేశానని కన్నతల్లిలాంటి పార్టీని నమ్ముకున్నాను తప్ప నీలాగ పార్టీ అధికారం కోల్పోగానే ఎత్తేసి పోలేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన నన్ను విమర్శిస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని సునీల్ రావు గుర్తెరగాలని నికార్సైన కాంగ్రెస్ వాదిగా నిబద్ధత కలిగిన పార్టీ సైనికుడిగా నా రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్లోనే కొనసాగిందని కొనసాగుతుందని సునీల్ రావు మాదిరిగా ఏ ఎండకు ఆగొడుగు పట్టే నాయకుడిని కాదు కాబట్టే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు సుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఖబర్దార్ సునీల్ రావు ఇంకోసారి నిబద్ధత కలిగిన నాపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు కాంగ్రెస్ పార్టీ సైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఎండీ తాజ్, శ్రవణ్ నాయక్, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నగేష్ ముదిరాజ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, బొబ్బిలి విక్టర్, జీడీ రమేష్, అస్తపురం రమేష్, మ్యాకల నర్సయ్య, జూపాక సుదర్శన్, కాంపెల్లి కీర్తి కుమార్, సిరాజుద్దీన్, ఖమ్రుద్దీన్, ఖలీల్, షైన్షా, భారీ, బషీర్, అమెర్, మాసూమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకులను గెలిపించాలి..ధన రాజకీయాలను ఓడించాలి

**టిపిటిఎఫ్ సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ రాష్ట్ర నాయకులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉపాధ్యాయ సమస్యల పట్ల అవగాహన ఉన్న వై.అశోక్ కుమార్ కి ఓటు వేయాలని టి పి టి ఎఫ్ కరీంనగర్ ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ మాజీ రాష్ట్ర నాయకుడు కోల రాజమల్లు పిలుపునిచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కార్పొరేట్ వ్యాపారులు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారు ఉపాధ్యాయులకు ప్రభుత్వ విద్యారంగానికి ఎలాంటి లాభం చేయరని ఇంకా నష్టం చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు కార్పొరేట్ వారిని గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలను మూసివేసే విధానాలకు మద్దతు తెలుపుతారని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తారని వారు ప్రశ్నించారు అందువల్ల 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చైర్మన్గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయ రంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వై.అశోక్ కుమార్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింప చేయడంలో శాయశక్తుల కృషి చేస్తారని, సిపిఎస్ రద్దు గురించి మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతారని సిపిఎస్ సాధించేవరకు నిరంతర పోరాటం చేస్తారని తెలిపారు.. ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తా రని తెలిపారు .. ఎస్.జి .టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఖచ్చితంగా వారికి ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తారని వారు తెలిపారు. టీఎస్ యూటీఎఫ్, బి టి ఎఫ్, టి జి జే ఎల్ ఏ, టి ఎస్ ఎం ఎస్ టి ఎఫ్,



ఎస్సీ ఎస్టీ టీఎఫ్ , ఎస్సీ ఎస్టీటీయు, ఎస్సీ ఎస్టీ యూఎస్ మొదలగు అనేక సంఘాలు మద్దతిస్తున్న ఉద్యమ పోరాట యోధుడు, అభ్యుదయ ఉద్యమ నాయకులు వై. అశోక్ కుమార్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటారని సమస్యల పట్ల పోరాటం చేస్తారని, వాటిని సాధించుకునే క్రమంలో ఉపాధ్యాయుల పక్షపాతిగా వ్యవహరిస్తారని కావున వారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిపిటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ రాష్ట్రనాయకులు కోల రాజమల్లు, టిపిటిఎఫ్ ఉద్యమ సీనియర్ నాయకులు పంజాల లచ్చయ్య, నేదునూరికనకయ్య, దేవదానం కోరారు .

# నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి చర్యలు

**-సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్య చరణ చర్యలు చేపట్టామని కరీంనగర్ సర్కిల్ కార్యాలయం సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలో ఈ నెలలో గారిష్టగా 765.53 MW విద్యుత్ డిమాండ్ 19.02.2025 రోజున 11.99 మిలియన్ యూనిట్లు నమోదు అయ్యిందని , రాబోయే మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని



తెలిపారు . ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి కొత్తగా ట్రాన్స్ఫార్మర్లు 189 ఏర్పాటు చేశామని, ఆలాగే 157 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని , 33/ 11 కెవి సబ్ స్టేషన్ లలో కొత్తగా 8 no.s పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని , 5 no.s పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని వివరించారు . విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 6 no.s ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటు చేశామని చెప్పారు . అవసరం మేరకు కొత్త ఫీడర్ల ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు .




# నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందాం

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

**సూర్య-గోదావరిఖని**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్ మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పట్టభద్రులను కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక భాస్కర్ రావు భవన్ లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల, గ్రాడ్యుయేట్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి మద్దతు తెలిపిందని గ్రాడ్యుయేట్లు అందరూ మొదటి ప్రాధా న్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యతో రాష్ట్ర పేరెంట్స్ ను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోని ముఖ్యమైన వైద్య విద్యలో, ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణి లో నిలబెట్టారని అన్నారు. నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ గా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి సాధిస్తారని చెప్పుకొచ్చారు. కరీంనగర్ జిల్లా తో పాటు చుట్టుపక్కల ఉన్న విద్యార్థులంతా నరేందర్ సార్ ట్యూషన్ చెప్తేనే తాము విద్యలో రాణిస్తామనే భావనతో వందలాదిగా సార్ ట్యూషన్ లో చేరిన విద్యార్థుల భవిష్యత్తు కోసం తను పీహెచ్డీ లాంటి ఉన్నత విద్యను త్యాగం చేసి తన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దిన త్యాగశీలి నరేందర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీ గా గెలిపించి ప్రజా పాలనను మరింత ముందుకు తీసుకు పోవాలని ఆయన పట్టభద్రుల ను మరో మారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు గౌతమ్ గోవర్ధన్, కె.కనకరాజు, ఆరెల్లి పోషం, సంకె అశోక్, మానాల శ్రీనివాస్, పడాల కనకరాజు, మణికంఠ రెడ్డి, తాళ్లపల్లి మల్లయ్య, కడారి సునీల్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, తొడుపునూరి రమేశ్ కుమార్, సాదుల శివ, ఆసాల నవీన్ పాల్గొన్నారు.



# డిమాండ్ కు తగ్గ నాణ్యమైన విద్యుత్ సరఫరా

**సూర్య, హుజూరాబాద్**

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యచరణ చర్యలు చేపట్టామని టీజీఎన్ పీడీసీఎల్ ఇంచార్జ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) సదర్ లాల్ అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ డివిజన్ లోని పలు సబ్ స్టేషన్లను సందర్శించి పనుల ప్రగతిని పరిశీలిం చారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో రాబోయే మూడు నెలల్లో గణ నీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశా మని అన్నారు. ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి కొత్త గా ట్రాన్స్ ఫార్మర్లు 45 ఏర్పాటు చేశామని, 36 ట్రాన్స్ ఫార్మర్ల సామ ర్థ్యం కూడా పెంచామని, మిగతా వాటి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆ పనులను ఫిబ్రవరి నెలలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఎలబా కలో 33/11 కెవి సబ్ స్టేషన్ కొత్తగా ఎన్1నెం. 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ నెలకొల్పామని అన్నారు. నూతన 33/11 కేవి సబ్ స్టేషన్లు హుజు రాబాద్, అమ్మనగుర్తి, కోరపల్లి లో ఏర్పాటు చేసిన వాటి పనులు జరుగు తున్నవని, త్వరితగతిన పనులు పూర్తి చేసి సర్వీస్ లోకి తీసుకో వాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైన్(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 5 నెం. ఎస్ ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటుకు పనులు జరుగుతున్నవని, అవసరం మేరకు కొత్త ఫీడర్ల ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని, ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఆపరేషన్ మేక రమేష్ బాబు, డిఈ ఆపరేషన్ హుజురాబాద్ ఎస్. లక్ష్మా రెడ్డి, డిఈ కన్స్ట్రక్షన్ చంద్రమౌళి పాల్గొన్నారు.